రూ.39 లక్షలతో కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణం



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలో బ్యాంక్ కాలనీలో రూ.39 లక్షలతో నిర్మిస్తున్న కాలనీ సంక్షేమ భవన నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్దిత సమయంలో భవనం పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకొచ్చే బాధ్యత అధికారులపై ఉంద న్నారు. కాలనీ సంక్షేమ సంఘాల బలోపేతా నికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కాలనీ సం క్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొ న్నారు.

ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ల నియామకం



మల్లాపూర్: నాచారం ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్‌గా డాక్టర్ బి.నరహరి , కో- కన్వీన ర్‌గా రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక ఉత్తర్వులను తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైనా సమాజ నిర్మాణానికి ఇంటలెక్చువల్ ఫోరం పనిచే యనున్నట్లు వివరించారు. విద్య, ఉపాధి అవ కాశం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

పోచారం: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరే సుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నారపల్లికి చెందిన మహ్మద్ నాజర్ అలీ అలియాస్ రజాక్ వివాహానంతరం చౌదరి గూడలోని మక్తలో నివాసం ఉంటున్నాడు. గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో మద్యా నికి బానిసకావడంతో కుటుంబంలో తరచుగా గొడవలు వచ్చేవి. దీంతో మనస్తాపం చెందిన అతడు బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3,215 ఎకరాల్లో తగ్గనున్న సాగు !

శివార్లలో వివిధ పంటల సాగు విస్తీర్ణం 24,900 ఎకరాలు

- వరి 17,251 ఎకరాలు, ఉద్యాన పంటలు 7,348 ఎకరాలు
- విత్తనాలు, ఎరువులు, పంట రుణాలపై వ్యవసాయశాఖ కసరత్తు



సాక్షి,సిటీబ్యూరో: లాభ సాటి పంటలను దృష్టిలో ఉంచుకుని పంటమార్పిడీకి అనుగుణంగా వర్షా కాలం పంటసాగుపై జిల్లా వ్యవసాయశాఖ ప్రణాళిక ఖరారు చేసింది. పంటసాగుకు సంబం ధించిన రైతులకు సరిపడా విత్తనాలు, ఫర్టిలైజర్, పంట రుణాల పంపిణీపై వ్యవసాయశాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. వర్షాకాలం పంటసాగులో భాగంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 24,900 ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రణాళిక రూపొందించిన వ్యవసాయశాఖ ఇందులో 7,348 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగ య్యేలా చర్యలు చేపట్టింది. పంట పెట్టుబడి కింద ప్రభుత్వం ప్రతి ఏటా అందిస్తున్న రైతు భరోసా పథకానికి సంబంధించి రైతులకు జూన్ కల్లా తమ ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా కసరత్తు జరుగు తోందని వ్యవసాయశాఖ వర్గాలు పేర్కొంటు న్నాయి.

వర్షాకాలం పంటసాగు ప్రణాళిక ఇలా..

మేడ్చల్ జిల్లాలో వర్షాకాలం పంటసాగు విస్తీర్ణం 24,900 ఎకరాలు కాగా.. ఇందులో 7,348 ఎక రాల్లో ఉద్యాన పంటలు సాగుచేసేలా వ్యవసాయ, ఉద్యాన శాఖలు చర్యలు తీసుకుంటోంది. వరి పం టసాగు 17,251 ఎకరాలు కాగా.. కంది, పత్తి , జొన్న పంటలు 520 ఎకరాల్లో రైతులు సాగు చేయ నున్నారు. పశుగ్రాసం, పంటసాగు 1,823 ఎకరాల్లో వేసేలా వర్షాకాలం ప్రణాళిక రూపొందిం చారు. 7,348 ఎకరాల్లో ఉద్యాన పంట సాగులో భాగంగా 4,035 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటల పంటలు, 1,460 ఎకరాల్లో కూరగాయలు, తీగజాతి ఆకుతోట పంటలు, మిగతా 30 పూలతోటలు సాగయ్యేలా వర్షాకాలం పంట ప్రణాళిక ఖరారు చేశారు. వర్షాకాలం పంట సాగుకు అనుగుణంగా సరిపడ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసా యశాఖ పేర్కొంటోంది.

అందుబాటులో ఎరువులు

మేడ్చల్ జిల్లాకు వర్షాకాలంలో రైతులకు సరిపడా ఎరువులు, ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచారు. వీటిలో 2,242 మెట్రిక్ టన్నుల యూరియా, 500 మెట్రిక్ టన్నుల డీఏపీ, 375 మెట్రిక్ టన్నుల ఎం ఓపీ, 400 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ, 2,491 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబా టులో ఉంచారు. ఈ ఎరువులు సొసైటీల ద్వారా రైతులకు విక్రయించేలా జిల్లా వ్యవసాయశాఖ చర్యలు తీసుకుంది.

6,522 రైతులకు పంట రుణాలు రూ.48 కోట్లు

మేడ్చల్ జిల్లాలో 6,522 మంది రైతులకు వివిధ బ్యాంకుల ద్వారా రూ.48 కోట్ల పంట రుణాలు పం పిణీ చేయాలని నిర్ణయించడంతో పాటు అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ చర్యలు తీసుకుం టోంది.

తగ్గిన పంటసాగు ఇలా...

జిల్లాలో గతేడాది వర్షాకాలం పంటసాగు విస్తీర్ణంతో ఈ ఏడాది పంటసాగు విస్తీర్ణాన్ని పోలిస్తే 3,215 ఎకరాల్లో పంటసాగు తగ్గుతోంది. గతేడాది వర్షాకా లంలో పంటసాగు విస్తీర్ణం 28,115 ఎకరాలు కాగా.. ప్రస్తుతం 24,900 ఎకరాల్లో పంటసాగు కాగలదని జిల్లా వ్యవసాయశాఖ ప్రణాళిక ఖరారు చేసింది. గతేడాదితో పోల్చితే ఉద్యాన పంటల సాగు ఈ ఏడాదిలో 863 ఎకరాల్లో పెరుగుతుం డగా, వరిపంట సాగు మాత్రం 1,649 ఎకరాలు తగ్గుతోంది. గతేడాదిలో 6,485 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు కాగా.. ప్రస్తుతం 7,348 ఎకరాల్లో సాగు చేసేందుకు వ్యవసాయశాఖ చర్యలు తీసు కుంటోంది. గతేడాది వరిపంట 18,900 ఎకరాల్లో సాగు చేయగా.. ఈ ఏడాదిలో 17,251 ఎకరాలకు మాత్రమే పరిమితమైంది.

విద్యుత్‌శాఖ అధికారుల ఫోన్ నంబర్ల మార్పు !

- మెరుగైన సేవలతో పాటు..
- త్వరితగతిన విద్యుత్ సమస్యలకు పరిష్కారం



మల్కాజిగిరి: మల్కాజి గిరి సబ్‌డివిజన్ పరి ధిలోని ఆనంద్‌బాగ్, వసంతపురి, వినాయక నగర్, మీర్జాలగూడ (గౌతంనగర్) సబ్‌స్టేషన్లతో పాటు ఏఎస్‌రావునగర్ సబ్ డివిజన్‌లోని వాజుపేయినగర్ సబ్‌స్టేషన్, మౌలాలి సబ్‌స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది, ఫ్యూజ్‌ఆఫ్ కాల్ నెంబర్లు మారాయి. గతంలో వారు ఉపయోగిస్తున్న నెట్‌వర్క్‌లో కాల్ డ్రాప్‌తో పాటు సిగ్నల్ సమస్య ఉండటంతో విద్యుత్ విభాగం నూతన నెట్‌వర్క్‌ను మార్చింది. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.

మల్కాజిగిరి డివిజన్ డీఈ	8712471473
మల్కాజిగిరి సబ్ డివిజన్ ఏడీఈ	8712471476
ఏఓ/ఈఆర్‌వో/మల్కాజిగిరి	8712471506
జేఏఓ/బిల్స్/ఈఆర్ఓ/మల్కాజిగిరి	8712471507

మీర్జాలగూడ (గౌతంనగర్) సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్ మీర్జాలగూడ	8712471488
లైన్ ఇన్‌స్పెక్టర్ మీర్జాలగూడ	8712471528
లైన్ ఇన్‌స్పెక్టర్ గౌతంనగర్	8712471527
లైన్‌మెన్ మీర్జాలగూడ	8712471551
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471492

వసంతపురి సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్	8712471489
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471563
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471531
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471494
వసంతపురి సబ్‌స్టేషన్	8712471502

వినాయకనగర్ సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్	8712471490
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471530
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471529
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471552
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471498

ఆనంద్‌బాగ్ (మల్కాజిగిరి) సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్	8712471487
సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్	8712471512
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471525
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471526
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471493
ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్..	8712471501

వాజుపేయినగర్ (నేరేడ్‌మెట్) సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్	8712471485
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471518
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471519
లైన్‌మెన్	8712471543
లైన్‌మెన్	8712471544
లైన్‌మెన్	8712471545
ఫోర్‌మెన్ గ్రేడ్ – 1	8712471510
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471499

మౌలాలి సబ్‌స్టేషన్..

ఏఈ ఆపరేషన్స్	8712471486
సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్	8712471514
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471520
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471521
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471522
లైన్‌మెన్	8712471546
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ)	8712471500
మౌలాలి సబ్‌స్టేషన్	8712471451

బోడుప్పల్: విద్యుత్ శాఖ టీజీఎస్‌పీడీసీఎల్ అసి స్టెంట్ ఇంజినీర్ బోడుప్పల్ ఫోన్ నంబర్లు అధికా రికంగా మార్చినట్లు ఏఈ వేణుగోపాల్ ప్రకటిం చారు.

ఏఈ	8712471 575
ఫ్యూజ్ ఆఫ్ కాల్	8712471618
లైన్ ఇన్‌స్పెక్టర్	8712471587, 8712471588
లైన్‌మెన్	8712471600
ఫోర్‌మెన్	8712471581

రామంతాపూర్ : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సి గూడ, రామంతాపూర్, ఉప్పల్, ఉప్పల్ భగాయత్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అం తరాయం కలిగినప్పుడు ప్రతి స్టేషన్‌లో 24 గంటలు అందుబాటులో ఉండే ×ఫ్యూజ్ ఆఫ్ కాల్¸ కార్యాల యాలకు ఫోన్‌ద్వారా సమాచారం అందిస్తే వెంటనే విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటారని బుధవారం అధికారులు ప్రకటించారు.

ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు..

హబ్సిగూడ	8712471613
రామంతాపూర్	8712471618
ఉప్పల్	8712471615
ఉప్పల్ భగాయత్	8712471620

నియోజకవర్గ సమస్యలపై జలమండలి ఎండీకి వినతి



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మధుయాష్కిగౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు

ఉప్పల్: నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలను పరి ష్కరించాలని ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ మందు ముల పరమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కిగౌడ్, నియోజకవర్గ కార్పొరేటర్లు బొం తు శ్రీదేవి, స్వర్ణరాజ్ శివమణిలు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో మురుగు సమస్యతో నిత్యం ప్రజలను వెంటాడుతోందని, వీటితో పాటు పెరుగుతున్న కాలనీల ఏర్పాటుకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని వినతిప త్రంలో కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల్లో పూడికతీసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. దీనిపై సానుకూలం గా స్పందించిన ఎండీ త్వరలో సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చినట్లు పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.

ప్రజా సమస్యలపై సీఎంకు లేఖ..

సానుకూల స్పందనకు కార్పొరేటర్ కృతజ్ఞతలు

మల్కాజిగిరి: ప్రజా సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆర్‌కేపురం, సఫిల్‌గూడ చెరువుల అభివృద్ధి, దోమలబెడద, తాగునీటి సమస్య, యూజీడీ తదితర సమస్యలపై చర్యలు తీసుకోవడంతో పాటు అభివృద్ధి పను లకు నిధులు కేటాయించాలని కోరానన్నారు. తాను పంపిన లేఖను జీహెచ్ఎంసీ కమిషన ర్‌కు పంపామని సమాచారం వచ్చిందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రికి ప్రజల తర పున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.

కార్పొరేటర్ పర్యటన



సంతోషిమానగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సునీత, ఏఈ మధురిమ

మౌలాలి : డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్‌లో మౌలాలి కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ జీహెచ్ ఎంసీ ఏఈ మధురిమతో కలిసి బుధవారం పర్య టించారు. సంతోషిమానగర్ దశాబ్దకాలంగా అభి వృద్ధికి నోచుకోలేదని, అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని, కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారుల అభివృద్ధికి ప్రతిపాద నలు సిద్ధం చేయాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు రాజు, ఆం జనేయులు, కృష్ణకుమారి, లక్ష్మి, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు మహేందర్, నరేందర్ పాల్గొన్నారు.

నేటి నుంచి మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాలు

మౌలాలి :ప్రశాంత్‌నగర్ హెచ్‌బీకాలనీ ఫేజ్-2లోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ 23వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 22 నుంచి 24 వరకు మూడ్రోజుల పాటు వైభవంగా నిర్వహించ నున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను బుధవారం ఆహ్వానం అందజేశారు. ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డితో పాటు కమిటీ ప్రతిని ధులు పాల్గొన్నారు.

'బాంబ్ డిస్పోజల్ టీమ్' తనిఖీలు



తనిఖీల్లో పాల్గొన్న మేడిపల్లి పోలీసులు

మేడిపల్లి: ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 'బాంబు డిస్పోజల్ టీమ్', పోలీస్‌సి బ్బంది, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి ప్రజలు రద్దీగా ఉండే బస్టాప్‌లు, హోటళ్లు, షాపింగ్‌మాల్స్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ నగర ప్రజలకు సూచనలు చేశారు. అనుమానాస్పద వస్తువులపై అనుమానం కలి గితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.





మల్లాపూర్‌లో నెమలి అనిల్



రామంతాపూర్‌లో..

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



అల్వాల్‌లో..

రామంతాపూర్ : ప్రధాన రహదారిలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక నేతలతో కలిసి నివాళులర్పించారు. టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్, నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్, డివిజన్ అధ్యక్షుడు రఫీక్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయ కులు ఎస్సీ, బీసీసెల్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ ఐయూ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అల్వాల్: అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్య క్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, యాదగిరి, సూర్యకిరణ్, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, సంజీవ్‌కుమార్, కృ ష్ణగౌడ్, భాస్కర్, శేఖర్, నాగేశ్వర్‌రావు, బలవంత్ రెడ్డి, రాజేందర్, స్వామి, వీవీ.రావు, శకుంతలనా యుడు, వీనస్‌మేరీ, బబిత, నిర్మల, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు వెంక టేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం గౌతంనగర్‌లో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ హాజరై రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

మిర్జాలగూడ చౌరస్తాలో..

కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగిరి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మిర్జాలగూడ చౌరస్తాలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శంకర్‌గౌడ్, యాదగిరి, లవకు మార్, సురేందర్, నరేందర్‌రాజు, రమేష్, తదిత రులు పాల్గొన్నారు.

బోడుప్పల్: టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియో జకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. పోగుల నర్సింహారెడ్డి,మాజీ మేయర్ తోటకూర అజయ్‌కుమార్, కొత్త కిషోర్‌గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కు మార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పిం చారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సాయికిర ణ్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు పీజీ సుదర్శన్, ఉమే ష్‌గౌడ్, రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, రాజేష్ తదితరు లున్నారు.

నాచారంలో..

నాచారం చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నేత వీఎస్. ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వ ర్‌రెడ్డి హాజరై నివాళులర్పించారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తోటకూర వజ్రేష్‌యాదవ్



గౌతంనగర్‌లో..

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి



జెడ్సీకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సునీత

గౌతంనగర్: డివిజన్ పరిధిలో అభివృద్ధి పను లకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ సునీత బుధవారం సికింద్రాబాద్ జోనల్ కమిష నర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజే శారు. డివిజన్ పరిధిలో రోడ్లు, బాక్స్ డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనుల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. అ నంతరం పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

బాలికపై లైంగిక దాడి..

నిందితుడిపై పోక్సో కేసు నమోదు

జవహర్‌నగర్: బాలికపై లైంగిక దాడిచేసిన నిందితుడిపై పోక్సో కేసు నమోదైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్ గబ్బి లాలపేట కేసీఆర్‌నగర్‌లో నివసించే అమ్మమ్మ ఇంటివద్ద బాలిక (14) ఉంటోంది. అదే కాల నీకి చెందిన గుడిపాటి రాజు (35) ఆటో డ్రైవర్. ఈనెల 19న ఇంట్లో ఎవరూ లేని సమ యంలో బాలికకు మాయమాటలు చెప్పి లైం గికదాడికి పాల్పడ్డాడు. విషయం బాలిక కుటుంబసభ్యులకు తెలపగా.. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



ఎమ్మెల్సీ కోదండరాంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలం గాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జూన్ 2 లోగా అమ లుచేయాలని, ఈనెల 25న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి ఆహ్వానించారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్, ఉపాధ్య క్షురాలు జానకిరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్య క్షులు ఆర్కే భూపాల్, భాస్కర్, జగన్‌యాదవ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హెచ్‌కే.పాటిల్



పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ తదితరులు

రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమం తేశేషపాటిల్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంక ట్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగ కుండా అధికారులు పనులను పర్యవేక్షిస్తూ ఉం డాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్ అధికారులపై తీవ్ర మైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జీహెచ్ ఎంసీ ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు, హరిలాల్, డీఈ నాగమణి, ఏఈ శ్వేతశ్రీ, వర్క్ ఇన్ స్పెక్టర్ మహేందర్ బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కీసరగుట్ట దేవస్థానంలో మరిన్ని మెరుగైన సేవలు

కీసర: కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించే దుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ తటాకం నారాయణశర్మ అన్నారు. బుధవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల మనోభావాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. భక్తుల పట్ల అర్చ కులు, ఆలయ సిబ్బంది ఇబ్బందికరంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376
9912225470
9912220571